నేటి దినపత్రిక
# సూర్య
17 వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
సోమవారం | 23 సెప్టెంబర్ 2024 | పేజీలు 8

## ఎస్ఈఐఎల్ ఎనర్జీకి రెండవ ఉత్తమ అవార్డు




**తోటపల్లి గూడూరు, మేజర్‌న్యూస్ :** భారతదేశంలో అతిపెద్ద స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదారులలో ఐపీపీ ఒకటైన ఎస్ఈఐఎల్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ భువనేశ్వర్‌లో జరిగిన ఒక వేడుకలో పారాదీప్ పోర్ట్ అథారిటీ నుండి 2వ ఉత్తమ ఎగుమతిదారు (కోస్టల్) అవార్డును గెలుచుకున్నట్లు ఆదివారం ప్రకటించింది. కోల్ సోర్సింగ్ అండ్ లాజిస్టిక్స్ హెడ్ కెప్టెన్ పవన్‌కుమార్ ఈ అవార్డును అందుకున్నారు. ఈ అవార్డుల గెలుచుకోవడమనేది సీల్ నిర్వహించే ప్రతి రంగంలో శ్రేష్ఠత, నిబద్ధత, అంకితభావానికి నిదర్శనం. ఒడిశాలోని పారాదీప్ పోర్ట్ యొక్క వ్యూహాత్మక ప్రదేశాన్ని సీల్ తన దేశీయ బొగ్గును ఎగుమతి చేయడానికి ఉపయోగిం చుకుంటుంది. ఈ బొగ్గు తిరిగి నెల్లూరు జిల్లాలోని అదానీ కృష్ణపట్నం -మిగతా 2లో

- నెల్లూరు 40వ డివిజన్‌లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం
- ఎంపీ వేమిరెడ్డితో కలిసి పర్యటించిన రాష్ట్ర మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ
- దీపావళి నాటికి మహిళలకు మూడు సిలిండర్ల పథకం అమలు
- వంద రోజుల్లో అమలైన పింఛన్ల పెంపు, డీఎస్సీ, అన్నా క్యాంటీన్లు, ల్యాండ్‌టైటలింగ్, రివర్స్ టెండరింగ్
- గత ప్రభుత్వపాలనపై తనదైన శైలిలో ఘాటైన విమర్శలు
- జగన్ పిల్లతనం, సైకో పాలనతో సర్వనాశనమైన రాష్ట్రం..
- ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం వచ్చాక అమలవుతున్న పథకాలు
- ప్రజలు కాస్త ఓపిక పడితే ఏడాదిలోపు కూటమి ప్రభుత్వ మార్క్ చూపిస్తామన్న మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ



## కూటమి ప్రభుత్వం.. ప్రజల ప్రభుత్వం

### ఓ ప్రణాళికాబద్ధంగా రాష్ట్రాభివృద్ధికి వ్యూహం చేస్తున్న సీఎం చంద్రబాబు

**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** విమర్శకుల నోళ్లు మూయించేలా ప్రజలే కూటమి ప్రభుత్వ సుపరిపాలకు ఇది మంచి ప్రభుత్వమని కితాబిస్తున్నారని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలియజేశారు. ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 40వ డివిజన్‌లో టీడీపీ శ్రేణులతో కలిసి మంత్రి పర్యటించారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్‌యాదవ్‌తో పాటు వందలాదిగా తరలివచ్చిన టీడీపీ శ్రేణులతో కలిసి మంత్రి డివిజన్‌లో పర్యటిస్తూ ఇది మంచి ప్రభుత్వం కరపత్రాలను ప్రజలకు పంచుతూ... వారందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు కదిలారు. డివిజన్‌కు విచ్చేసిన మంత్రి నారాయణకు టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ క్రమంలో డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో పర్యటించిన మంత్రి, ఎంపీ, ప్రజాప్రతినిధులు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రజలకు వివరించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వ సుపరిపాలనకు ప్రజలు చూపిస్తున్న ఆధరణ ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇది మంచి ప్రభుత్వం అనే ఓ కార్యక్రమాన్ని చేపట్టి ఈ రోజుల పాలనలో ప్రభుత్వం ఏమి చేసిందో ప్రజలకు వివరిస్తుంటే వారి ఆనందానికి హద్దుల్లేకుండాపోతున్నాయని హర్షం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు -మిగతా 2లో

## మల్లికార్జున యాదవ్ రూ.10 లక్షలు విరాళం




**నెల్లూరు జడ్పీ, మేజర్‌న్యూస్ :** జనసేన పార్టీ రాష్ట్ర క్రమశిక్షణా విభాగం అధ్యక్షులు, జాతీయ అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్ సారధ్యంలో జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌ను కలిసి రూ.10 లక్షలను నెల్లూరు జిల్లా కోర్ కమిటీ మెంబర్ నూనె మల్లికార్జున యాదవ్ అందించారు.

## వలసబాట పట్టిన బుచ్చి నగర పంచాయతీ కౌన్సిలర్లు

- వేమిరెడ్డి దంపతుల ఆద్వర్యంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్న ఛైర్‌పర్సన్‌తో సహా 7 మంది కౌన్సిలర్లు
- పసుపు కండువాలు కప్పి టీడీపీలోకి ఆహ్వానించిన మంత్రి నారాయణ

వివరాలు 02లో



## దేవరపాలెంలో నారా లోకేష్ ఆరోగ్య రక్ష కార్యక్రమం

### ఆరోగ్యశ్రీ లేని పక్షాన డాక్టర్ల, స్నేహితుల, దాతల సహకారంతో వైద్యం

వివరాలు 02లో



### 26న జనసేనలోకి చేరనున్న

## ముగ్గురు మాజీ ఎమ్మెల్యేలు

**నెల్లూరు జడ్పీ, మేజర్‌న్యూస్ :** ఏపీలో రోజు రోజుకూ జనసేన పార్టీ పుంజుకుంటుంది. ఈనెల 26న వైసీపీ మాజీ ఎమ్మెల్యేలు బాలినేని శ్రీనివాసరెడ్డి, సామినేని ఉదయభాను, కిలారి రోశయ్యలు జనసేనలో చేరుతున్నట్లు జనసేన ప్రకటించింది. వీరితోపాటు విజయనగరం జిల్లాకు చెందిన అవనపు విక్రమ్, భావన, ప్రకాశం జిల్లాకు చెందిన యాదాల అశోక్, రత్నభారతి కూడా పార్టీ కండువా కప్పుకోనున్నట్లు తెలిపింది. ఈ మేరకు ఆ పార్టీ ట్వీట్ చేసింది.

## మున్సిపల్ కార్యాలయ నిర్మాణ పనులు పునః ప్రారంభం

లోపల పేజీలో






# వలసబాట పట్టిన బుచ్చి నగర పంచాయితి కౌన్సిలర్లు

- వేమిరెడ్డి దంపతుల ఆధ్వర్యంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్న
- ఛైర్‌పర్సన్‌తో సహా 7 మంది కౌన్సిలర్లు
- పసుపు కండువాలు కప్పి టీడీపీలోకి ఆహ్వానించిన మంత్రి నారాయణ



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 100 రోజుల పాలన చూసి ప్రభవితులైన వైసీపీ నాయకులు తెలుగుదేశం పార్టీలోకి చేరేందుకు వస్తున్నారని మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. నెల్లూరులోని వీపీఆర్ నివాసంలో బుచ్చి నగర పంచాయితీకి చెందిన ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజతో సహా 7 మంది వైసీపీ కౌన్సిలర్లు వేమిరెడ్డి దంపతుల సమక్షంలో టీడీపీలో చేరారు. వైసీపీ వీడి టీడీపీలోకి చేరిన కత్తి నాగరాజు, పఠాన్ నస్రీన్, రాచూరి సత్యం, ప్రసాద్, రహమత్, శ్రీదేవిలకు మంత్రి నారాయణ కండువాలు పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల నిధులు దారి మళ్లించడంతో అభివృద్ధి జరగలేదన్నారు. గత ప్రభుత్వ చేతకానితనం కారణంగా స్థానిక సంస్థలకు కేంద్రం నుంచి వచ్చే నిధులు రాబట్టుకోలేక పోయిందన్నారు. ప్రజాసేవ చేయాలన్న తపనతో రాజకీయాలలోనికి వచ్చి తమకు ఓట్లేసి గెలిపించిన ప్రజలకు ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో స్థానిక ప్రజా ప్రతినిధులు టిడిపి లోనికి వస్తున్నారని తెలిపారు. నిధుల లేమితో అభివృద్ధికి నోచుకోని బుచ్చినగర పంచాయతీకి తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి వచ్చాక 1 కోటి 42 లక్షలు నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. టీడీపీ పాలనలో బుచ్చి పట్టణాన్ని అభివృద్ధి చేస్తామని, కొత్తగా టీడీపీలోకి చేరిన కౌన్సిలర్లు పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి బుచ్చి పట్టణ అభివృద్ధే లక్ష్యంగా వైసీపీ వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్న మున్సిపల్ ఛైర్మన్, కౌన్సిలర్లను అభినందించారు. అపార్థాలు, అపోహలకు తావివ్వకుండా పాత కొత్త టీడీపీ నాయకులు సమన్వయంతో కలిసి పని చేయాలని కోరారు. ఇన్నాళ్లు నిధుల లేమితో అభివృద్ధికి నోచుకోని బుచ్చి పట్టణం మంత్రి నారాయణ సహకారంతో రానున్న ఐదేళ్లలో ప్రగతి పథంలో దూసుకెళ్తుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజాహిత కార్యక్రమాలతో జనరంజక పాలన చేస్తున్న చంద్రబాబుకు అండగా నిలవాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

బుచ్చిరెడ్డి పాళెం మున్సిపల్ ఛైర్‌పర్సన్ మోర్ల సుప్రజ మాట్లాడుతూ.. బుచ్చి పట్టణ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్న ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి నాయకత్వంలో టీడీపీ క్రమశిక్షణ గల కార్యకర్తలుగా పని చేస్తామన్నారు. పార్టీలోని సీనియర్ల సలహాలు సూచనలు తీసుకుంటూ బుచ్చి పట్టణ అభివృద్ధి కోసం పాటు పడతామన్నారు. కార్యక్రమంలో నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్‌తోపాటు బుచ్చిరెడ్డి పాళెం చెందిన పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# దేవరపాలెంలో నారా లోకేష్ ఆరోగ్య రక్ష కార్యక్రమం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని దేవరపాలెం గ్రామంలో ఆదివారం నారా లోకేష్ ఆరోగ్య రక్ష కార్యక్రమాన్ని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నారా లోకేష్ ఆరోగ్య రక్ష కార్యక్రమం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో చేపట్టేందుకు ముఖ్య ఉద్దేశం.. అనేక మందికి అనేక రకాల జబ్బులు ప్రాథమిక దశలో గుర్తిస్తే ఆ వ్యాధులకు వ్యాధి నివారణ ఉంటుందన్నారు. వైద్యం చేయించుకుంటే ఆ వ్యాధి నయం అవుతుందని, కానీ అనేక మందికి ఆ జబ్బు ముదిరి, చివరి దశ వరకు తెలియక, చివరి దశలో వైద్యం అందక మరణించే పరిస్థితి ఉందని, ఈ పరిస్థితిని అధిగమించేందుకే ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. నారా లోకేష్ ఆరోగ్య రక్ష కార్యక్రమం నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వాడవాడలా నిర్వహించి, వ్యాధి నిర్ధారణ పరీక్షల కేంద్రం ఏర్పాటు చేసి, మెరుగైన వైద్యం అందిస్తామన్నారు. ప్రాథమిక దశలో వ్యాధిని గుర్తించినట్లయితే ఆరోగ్యశ్రీ పరిధిలో ఉంటే వైద్యం చేయించడం, లేని పక్షాన డాక్టర్ల, స్నేహితుల, దాతల సహకారంతో వైద్యం చేయిస్తానని హామీనిచ్చారు. నారా లోకేష్ ఆరోగ్య రక్ష కార్యక్రమంలో బీపీ, షుగర్ చెకప్‌ల నుండి గుండె జబ్బుల, కాన్సర్ పరీక్షల వరకు అన్ని విధాల పరీక్షలు మీ ప్రాంతంలోనే నిర్వహిం చి, వ్యాధి నిర్ధారించి, అవసరమైన చికిత్స చేయిస్తామన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ప్రారం భమైన నారా లోకేష్ ఆరోగ్య రక్ష కార్యక్రమం రాష్ట్రమంతటా స్వచ్ఛంద సేవా సంఘాలు, రాజకీయ నాయకత్వాలు, కులమతాలకు అతీతంగా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడేందుకు వైద్య నిర్ధారణ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆశిస్తున్నామ న్నారు. నారా లోకేష్ ఆరోగ్య రక్ష కార్యక్రమానికి సహకరించిన మెడికవర్ హాస్పిటల్ యాజమాన్యానికి, డాక్టర్లకు, సిబ్బందికి నెల్లూరు రూరల్ నియోజకవర్గ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమ కన్వీనర్ దాట్ల చక్రవర్ధన్ రెడ్డి అందరితో సమన్వయం చేసుకొని, అన్ని ఏర్పాట్లను చేసినందుకు అభినందనలు తెలిపారు. కార్యక్రమానికి కావలసిన మౌళిక సదుపాయాలను ఏర్పాటు చేసిన వేదగిరి లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం మాజీ ఛైర్మెన్ వేమిరెడ్డి సురేంద్రరెడ్డి, స్థానిక నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# కూటమి ప్రభుత్వం.. ప్రజల ప్రభుత్వం

*(మొదటి పేజీ తరువాయి)*

అధికారం చేపట్టిన తొలి 100 రోజుల్లోనే ఎన్నో సంక్షేమ, అభివృద్ధి పనులు చేపట్టినందుకు సంతోషంగా ఉందని ప్రజలు చెబుతున్నారని చెప్పారు. పెన్షన్ల విషయంలో చెప్పిన మాట ప్రకారం రూ.3వేల పింఛన్‌ను రూ.4వేలకు చేశారని, దివ్యాంగులకు ఏకంగా రూ.6వేల పెన్షన్ నగదు ఇస్తున్నామన్నారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా కూటమి ప్రభుత్వం పెన్షన్ల విషయంలో చాలా మేలు చేసిందని ప్రజలు ఆనందంగా ఉన్నారని చెప్పారు. అలాగే ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న వారి కోసం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసి 16,437 మందికి ఉపాధి కల్పించేవిధంగా చర్యలు తీసుకున్నామన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వం బకాయిలు పెట్టిన రూ.1674 కోట్ల నిధులను రైతులకు ఇవ్వడం జరిగిందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులను గత ప్రభుత్వం దుర్వినియోగం చేసి అభివృద్ధిని మరచిపోతే.. కూటమి ప్రభుత్వం రాగానే రూ.1452 కోట్లు పంచాయతీలకు, మున్సిపాలిటీలకు నిధులు ఇచ్చి అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు తీయిస్తున్నామన్నారు. మరో నాలుగు నెలల్లో కేంద్రప్రభుత్వం నుంచి మరికొంత మ్యాచింగ్ ఫండ్ వస్తుందని చెప్పారు. దీంతో స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు ఎంతో సంతోషంగా ఉన్నారని తెలియజేశారు. పేదవాడు 5 రూపాయలకే కడుపునిండా భోజనం చేసే అన్నక్యాంటీన్లను మూయించి పేదల నోటికాడ కూడు తీయించిన శాపమే కొట్టి జగన్‌కు 11 సీట్లకే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. అలాంటి కూటమి ప్రభుత్వం రాగానే పేదలను దృష్టిలో పెట్టుకుని చెప్పిన మాట ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా అన్న క్యాంటీన్లను రీ ఓపెన్ చేశామని తెలియజేశారు. కూటమి ప్రభుత్వం రాగానే ప్రజలకు నష్టం సమకూర్చే ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దు చేశామని చెప్పారు. విజయవాడ నగరంలో గత 200 ఏళ్లల్లో ఎప్పుడు లేనంతగా వరదలు రావడంతో నష్టం చేకూరుందన్నారు. పరిమితికి మించి బుడమేరుకు వరద నీరు రావడంతో మూడు చోట్ల గండి పడడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని తెలిపారు. అయితే ఎక్కడ కూడా వెనకడుగేయకుండా సీఎం చంద్రబాబు క్షేత్రస్థాయిలో ఉండి సహాయ చర్యలు చేపట్టారని చెప్పారు. గతంలో జగన్ ఇలాంటి కార్యక్రమాలు చేపట్టిన దాఖలాలు లేవని మండిపడ్డారు. జగన్ పాలనలో రాజ్యసభ్యులు సీఎం చాంబర్‌కు వెళ్లలేని పరిస్థితి ఉండేదన్నారు.



కానీ ప్రస్తుతం సీఎం చంద్రబాబు సమయపాలన పాటిస్తూ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నారని కొనియాడారు. టీటీడీ విషయంలో రివర్స్ టెండరింగ్ ద్వారా సర్వం నాశనం చేశారని మండిపడ్డారు. మున్సిపల్ శాఖకు రావాల్సిన నిధులన్నీ జగన్ డైవర్ట్ చేసి ఖజానాను ఖాళీ చేశారని మండిపడ్డారు. జగన్ పిల్లతనమో, ఈగోనో, శాడిస్ట్ తనం వల్లనో లేక రాజకీయం తెలియకనో గత ఐదేళ్లలో రాష్ట్రపరిపాలన అదోగతి పాలైంద న్నారు. కానీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చాక పరిస్థితులన్నింటిని చక్కదిద్దడం జరుగుతుందని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం దీపావళికి మహిళలకు మూడు సిలిండర్ల పథకాన్ని అమలు చేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం వల్ల గాడి తప్పిన పాలనను ఓ ప్రణాళికాబద్ధంగా సక్రమంగా చేసేందుకు ముఖ్యమంత్రి అహర్నిశలు కృషి చేస్తున్నారని, ప్రజలు కాస్త ఓపికపడితే ఏడాదిలోపంతా చక్కదిద్దుకుంటుందని మంత్రి హామీ ఇచ్చారు. అనంతరం ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, టీడీపీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి మాట్లాడారు.

## ఎస్‌ఈఐఎల్ ఎనర్జీకి రెండవ ఉత్తమ అవార్డు

*(మొదటి పేజీ తరువాయి)*

పోర్టులో దిగుమతి అవుతుందన్నారు. ఈ సందర్భంగా కంపెనీ సీఈవో రాఘవ్ త్రివేది.. తమ సిబ్బందిని అభినందించారు. పారదీప్ పోర్ట్ అథారిటీ నుండి ఈ అవార్డును గెలుచుకున్నందుకు మేము గర్విస్తున్నారన్నారు. అతిపెద్ద స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదారులలో ఒకరిగా, మా కార్యకలాపాల యొక్క అన్ని అంశాలలో శ్రేష్ఠతకు కట్టుబడి ఉన్నామన్నారు. ఈ అవార్డు మా బృందం యొక్క కృషి, అంకితభావానికి నిదర్శనమన్నారు. స్థిరత్వం, సమర్థతపై మా దృష్టి ఈ గుర్తింపును సాధించడానికి మాకు సహాయపడిందన్నారు. మేము మా అన్ని ప్రయత్నాలలో శ్రేష్ఠత కోసం ప్రయత్నిస్తూనే ఉంటామని ఆయన పేర్కొన్నారు.

### మున్సిపల్ కార్యాలయ

## నిర్మాణ పనులు పునఃప్రారంభం



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** గత ప్రభుత్వ హయాంలో ఆర్భాటంగా శంఖుస్థాపన చేసి, నాలుగేళ్లుగా నిర్మాణానికి నోచుకోక శిలాఫలకానికే పరిమితమైన బుచ్చి మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణానికి నిధులు చేయించామని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. ఈ మేరకు బుచ్చిరెడ్డిపాలెంలోని మున్సిపల్ కార్యాలయ పునర్నిర్మానానికి ఆదివారం టెంకాయ కొట్టి నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంతో నిధులు లేక అభివృద్ధికి నోచుకోని బుచ్చి పట్టణానికి మౌలిక సదుపాయాలు కల్పిస్తానన్నారు. ఇప్పటికే శంఖుస్థాపన చేసిన మున్సిపల్ కార్యాలయానికి మళ్ళీ శంఖుస్థాపన చేయడమేంటి అని వ్యాఖ్యానించే కొందరి నోళ్లు మూయించేలా నేను మున్సిపల్ కార్యాలయ భవన శంఖుస్థాపన చేసేందుకు రాలేదనీ, నిర్మాణ పనులను పునః ప్రారంభించడానికి వచ్చానన్నారు. ఈ కార్యక్రమంలో బుచ్చి పట్టణ మున్సిపల్ కమీషనర్ చంద్రశేఖర్ రెడ్డి, బుచ్చి రూరల్ మరియు అర్బన్ మండల టిడిపి అధ్యక్షులు ఎం వి శేషయ్య, బత్తుల హరికృష్ణ కౌన్సిలర్లు రామానాయుడు, కొండయ్య, తాళ్ళస్వామి, సునీల్,తాళ్ళ వైష్ణవి, ప్రత్యూషలతో పాటు స్థానిక టిడిపి నాయకులు బండ్ల కొండయ్య, వింజం మహేష్, బచ్చేభాయ్ తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు రూరల్‌లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ : ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నేడు దేవరపాలెం గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేస్తున్న మంచి కార్యక్రమాలను రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి వివరించారు. వంద రోజుల్లో ప్రభుత్వం చేపట్టిన పనులను ప్రజలకు వివరిస్తుంటే ప్రజల నుంచి అనూహ్యమైన స్పందన లభిస్తుంది పేదోళ్ల ఆకలిని తీర్చే అన్నా క్యాంటీన్‌ను తిరిగి ప్రారంభించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 3000 రూపాయల పెన్షన్‌ను 4000 రూపాయలు చేసి ఒకటో తేదీ ఇంటింటికి వచ్చి పెన్షన్ ను అందిస్తున్న ఘనత చంద్రబాబు నాయుడుకి దక్కుతుంది. విజయవాడను వరదలు ముంచెత్తిన, 74 ఏళ్ళ వయస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కష్టపడిన తీరును ప్రపంచం అంతటా కూడా ప్రశంసించింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఇందుపూరు శ్రీనివాసులు రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు జలదంకి సుధాకర్, సాబీర్ ఖాన్, వేదగిరి లక్ష్మి నరసింహస్వామి వారి దేవస్థానం మాజీ ఛైర్మెన్ వేమిరెడ్డి సురేంద్ర రెడ్డి, టీడీపీ నాయకులు నారాయణ రెడ్డి, పద్మాకర్ రెడ్డి, తాటిపర్తి బాబు, ముత్యం శెట్టి శీనయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంతరించిపోతున్న సముద్ర జీవులను కాపాడుకుందాం



## సముద్ర తీర శుభ్రతలో మత్స్యకార యువత

విడవలూరు, మేజర్‌న్యూస్ : సముద్రంలో అరుదైన ఆలివ్ రీడ్లీ వంటి తాబేల జాతిని కాపాడుకోవాలంటే సముద్ర తీరాన్ని సురక్షితంగా ఉంచుకోవాలని స్థానిక మత్స్యకారులు కోరారు. స్వచ్ఛ సాగర్ సురక్షిత సాగర్ కార్యక్రమంలో భాగంగా స్థానిక మత్స్యకారులు మండలంలోని పెద్దపాలెం సముద్ర తీరాన్ని శుభ్రం చేశారు. ఈ సందర్భంగా స్థానిక మత్స్యకార నాయకులు కే శ్రీనివాసులు, ఎం.పోలయ్య మాట్లాడుతూ.. సముద్ర తీరాన్ని శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా సముద్రంలోని జీవరాసులను కాపాడుకోవచ్చునని తెలిపారు. ముఖ్యంగా చాలా జీవరాసులు సముద్రం ఒడ్డుకు వచ్చి సేదతీరుతుంటాయని అలాంటి సమయంలో తీరం చెత్తాచెదారంతో నిండి ఉంటే ఆ చెత్తను తిని అవి మరణించే ప్రమాదం ఉందని ఆవేదన చెందారు. ఇందులో భాగంగా మెరైన్ పోలీసు శాఖ మరియు మత్స్యశాఖ అధికారులతో కలిసి సముద్ర తీరాన్ని శుభ్రం చేయడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే అరుదైన సముద్ర తాబేలును, చేపలను రక్షించే పనులు స్థానిక మత్స్యకారులు దృష్టి సారించడం జరిగిందని ఇందులో భాగంగానే సముద్ర తీరాన్ని కూడా స్వచ్ఛంగా ఉంచుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సంవత్సరం వేసవికాలంలో ఎక్కువగా తాబేలు తీర ప్రాంతానికి వచ్చి గుడ్లు పెట్టి వెళ్తుంటాయని అలాంటి సమయంలో సముద్రపు గట్టిన ఉన్న మేతను తినడం జరుగుతుందన్నారు. అలాంటి సమయంలో తీరం వెంబడి చెత్త ఉంటే వాటిని తినే ప్రమాదం ఉందని దానివల్ల అరుదైన తాబేలు అంతరించిపోయే ప్రమాదం ఉందని ఇందులో భాగంగానే సముద్ర తీరాన్ని శుభ్రం చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందుకోసంగా మత్స్య యువత ఒక బృందంగా ఏర్పడి నిత్యం సముద్ర తీరాన్ని శుభ్రం చేయడం జరుగుతుందని తెలిపారు.

# దర్గా ప్రాంగణంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం

## వర్ల విశ్వనాథ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్



నెల్లూరు బార్కస్, మేజర్‌న్యూస్ : నెల్లూరు నగరంలోని బారాషాహిద్ దర్గా స్వర్ణాల చెరువు ప్రాంగణంలో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కొటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ రాష్ట్ర నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిల సూచనల మేరకు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని వర్ల విశ్వనాథ్ మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దర్గా కమిటీ సభ్యుల సహకారంతో చేపట్టారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ వర్ల కొండయ్య పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ.. బారాషాహిద్ దర్గా ప్రాంగణం పర్యాటకులకు ఎంతో ఆహ్లాదాన్ని, ప్రశాంతతను కల్పిస్తుందన్నారు. స్వర్ణాల చెరువులో పేరుకు పోయిన గుర్రపు డెక్క, పరిసర ప్రాంతంలోని చెత్త, పిచ్చి మొక్కలను తొలగించడం జరిగిందన్నారు. తమ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. స్వచ్ఛ భరత్‌లో భాగంగా స్వచ్ఛ నెల్లూరు కోసం తమ ట్రస్ట్ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన ఎమ్మెల్యేకు సహాయ సహకారాలు అందించిన దర్గా కమిటీ సభ్యులకు, తమ సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సెక్రటరీ మలారపు నాగరాజు, కోశాధికారి వర్ల మల్లికార్జున్, దర్గా కమిటీ సభ్యులు, సమీ హుసేని, శంషుద్దీన్, మస్తాన్, షేక్ సుభాన్ వాలి, హరి, బాబు, షాజహాన్, ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# తండ్రి జ్ఞాపకార్థం చిన్నారులకు అన్నదానం

కావలి, మేజర్‌న్యూస్ : కావలి రూరల్ మండలం చిన్నారులకు కావలి హ్యాపీ సేవా సంస్థ అధ్యక్షులు అన్నదానాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గనిబాషా మాట్లాడుతూ.. హ్యాపీ సేవా సంస్థ సలహాదారు చేవూరు ప్రభయ్య వారి తండ్రి అయిన కీర్తిశేషులు చేవూరు కోటయ్య జ్ఞాపకార్థంగా ఆదివారం చిన్నారులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఎంతో శుభకరమని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న అని నిరుపేదలను ఆదుకునేందుకు ముందుకు రావాలని తెలిపారు. అనంతరం చిన్నారులకు విద్యాసామాగ్రి అందించారు. అనంతరం స్వీట్స్ ను కూడా పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో లోక్‌అదాలత్ సభ్యులు సభ్యులు ఎం. మాలకొండ రెడ్డి, దాత చేవూరు బ్రహ్మయ్య, నౌషత్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రింటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడుగా ఉమా మహేశ్వర రావు ఎన్నిక



నెల్లూరు (జడ్పీ), మేజర్‌న్యూస్ : నెల్లూరు జిల్లా ప్రింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన శ్రీ విఘ్నేశ్వర ప్రింటర్స్ అధినేత గురువాలి ఉమామహేశ్వరరావు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఆదివారం ఉదయం నెల్లూరులో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వరరావుని సత్కరిస్తున్న నెల్లూరు జిల్లా అగ్నికులక్షత్రియ సంఘం ప్రధాన కార్యదర్శి తిరువత్తూరు శివశంకర్, సహాయ కార్యదర్శి గండవరపు చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నా సేవ కోసం నా వంతుకు జనసేన నాయకులు 21.5 లక్షల విరాళం

నెల్లూరు (జడ్పీ), మేజర్‌న్యూస్ : భావితరాల భవిష్యత్తు కోసం రాజకీయ ప్రస్థానం కొనసాగిస్తున్న జిల్లా జనసేన పార్టీ నాయకులు తమ వంతు బాసటగా నిలిచారు. నా సేన కోసం నా వంతు అంటూ ముందుకు వచ్చి 21,50,000లక్షలు అందజేశారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల కార్యక్రమంలో పార్టీ కాన్ ఫ్లిక్ట్ మేనేజ్ మెంట్ హెడ్ వేములపాటి అజయ్ కుమార్ సమక్షంలో అందజేశారు. నూనె మల్లిఖార్జున్ యాదవ్ 10లక్షలు, వేములపాటి అజయ్ కుమార్ 2లక్షలు, జంపాల ప్రకాష్ 2లక్షలు, కొణిదల గిరీష్ 2లక్షలు, గుమ్మినేని వాణీ భవాని 1.5 లక్షలు అందజేశారు.

# లడ్డులో కల్తీ నెయ్యి అని చెప్పేందుకు లడ్డు తిన్న ప్రతిభక్తుడు సాక్ష్యం : బీజేపీ నాయకులు



నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ : లడ్డులో కల్తీ నెయ్యి అని చెప్పేందుకు లడ్డు తిన్న ప్రతి భక్తుడు సాక్ష్యమని, లడ్డులో కల్తీ నెయ్యి ఉందో లేదో వెంటనే విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలని రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకులు కరణం భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీ వెంకటేశ్వర స్వామికి ఎంతో ప్రీతిపాత్రమైన ప్రసాదం లడ్డు అదేవిధంగా ప్రతి భక్తుడికి అంతే ప్రీతిపాత్రం. కానీ ఎందుకో తెలియదు కానీ ఆ లడ్డుకు మెయిన్ గా వాడే నెయ్యిలో కల్తీలు జరిగినాయి అని స్వయంగా ముఖ్యమంత్రి ప్రకటన చేశారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి క్రిస్టియన్ కాబట్టి వారికి మీద అంత నమ్మకం లేదని తెలుసు దీని మీద ప్రజలు చాలా ఆందోళనగా ఉన్నారన్నారు. దీని మీద కేంద్ర మంత్రులు కూడా ఆందోళన చెంది దీని మీద వెంటనే తగు విచారణ జరిపి దోషుల మీద కఠినమైన చర్యలు తీసుకోవాల్సిందిగా డిమాండ్ డిమాండ్ చేస్తున్నానన్నారు.

# డీఎస్పీని కలిసిన టీడీపీ నేతలు



జలదంకి, మేజర్‌న్యూస్ : కావలి డీఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పి.శ్రీధర్‌ని ఆదివారం ఉదయం మర్యాదపూర్వకంగా కలసి శాలువా కప్పి పూల బొకేనును అందజేసి శుభాకాంక్షలు తెలియజేసిన జలదంకి మండలం అన్నవరం గ్రామ బిట్టు-2 ఎంపీటీసీ సభ్యులు కోర్సిపాటి మాధవరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు పూనూరు రామకృష్ణారెడ్డి, బెల్లంకొండ రవికుమార్ ఉన్నారు.

## పేద ప్రజలకు అండగా..

# ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్

- పేదవారికి ఆకలి తీర్చడంలో ఎంతో ఆనందాన్ని కలిగిస్తుంది
- ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సాయి ప్రవీణ్, రూపేష్, బాల సుబ్రహ్మణ్యం, ఉమాశంకర్, వినయ్



**సంగం, మేజర్‌న్యూస్ :** ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ఏర్పడి సంవత్సరం రోజులు అయింది. సాయి ప్రవీణ్, రూపేష్, బాల సుబ్రహ్మణ్యం, ఉమాశంకర్, వినయ్ ఏర్పాటు చేసుకొని ఈ ట్రస్టు ద్వారా పేద ప్రజలకు అండగా నిలవాలని ఆలోచనతో యువతకు స్ఫూర్తితో నిలిచారు. ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఇప్పటికే పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేసి జిల్లా ప్రజలలో మన్ననలు పొందడం జరిగింది. పేదవాడు ఎక్కడ ఆకలితో పడుకున్నా ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వారి వద్దకు వెళ్లి భోజనం అందించే వారి ఆకలి తీర్చడంలో ముందు ఉండడం జరుగుతుంది. అదేవిధంగా ఇల్లు లేని నిరుపేదలకు రోడ్డు మీద నివసిస్తున్న అనాధలకు అండగా నిలిచి వారికి దుప్పట్లో, వస్త్రాలు పంపిణీ చేసి వారికి తోడుగా నీడగా నిలవడంలో ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ అనేది పేదవారి కోసం ఏర్పడిన చారిటబుల్ ట్రస్ట్‌గా ప్రజలలో ముద్ర వేసుకోవడం జరిగింది. ఇప్పటివరకు దుప్పట్ల పంపిణీ, వస్త్ర పంపిణీ, నిరుపేదల నివసించే దగ్గర అన్నదానం, ఎండాకాలంలో పేదల దాహానికి ఇచ్చేందుకు మంచినీటి చలి వేంద్రం, మజ్జిగ చలివేంద్రం ఇలా అనేక సామాజిక కార్యక్రమాలు చేస్తూ నిరుపేద ప్రజలకు మేమున్న మేము ఆదుకుంటాం అనే ఒక భరోసా కల్పిస్తూ పేద ప్రజలకు అండగా ఉంటున్న ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సాయి ప్రవీణ్, రూపేష్, బాల సుబ్రహ్మణ్యం, ఉమాశంకర్, వినయ్ ప్రజలు, పెద్దలు, రాజకీయ నాయకులు అభినందనలు తెలియజేస్తూ ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సాయి ప్రవీణ్ మాట్లాడుతూ.. మా ట్రస్ట్ యొక్క ప్రధాన ఉద్దేశం ఆకలితో ఉన్న పేదవాడి కడుపు నింపడంలో మా ట్రస్ట్ ఎప్పుడూ ముందు ఉంటుందని తెలిపారు మేము ఈ ట్రస్ట్ పెట్టడానికి ప్రధాని ఉద్దేశం సమాజంలో పేదవాడి ఆకలి ఎంత ఘోరంగా ఉంటుందో చూసి బాధేసి నేను మా ట్రస్ట్ సభ్యుల సహకారంతో ఒక ట్రస్ట్ రూపొందించుకొని ఈ ట్రస్ట్ ద్వారా పేదవాడైనా ప్రతి ఒక్కడికి మా వంతు సహాయ సహకారాలు అందించేందుకు కృషి చేయాలని అందరం ఒక ఆలోచనతో ముందడుగు వేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు కొంతమంది స్నేహితుల సహకారంతో, మా సొంత నిధులతో పేదవాడికి సహాయ సహకారాలు అందిస్తున్న భవిష్యత్తులో కూడా మరెన్నో సామాజిక కార్యక్రమాలు చేసి పేదవాడి ఆకలి తీర్చడంలో ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ మా వంతు సహాయం మేము చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సాయి ప్రవీణ్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు కూడా సమాజంలో ఉన్నట్టు వంటి పేదవారికి సహాయ సహకారాలు అందించడంలో తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మా ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్‌కి ఎవరైనా దాతలు ఉంటే సహాయ సహకారాలు అందిస్తారని ఆశిస్తున్నాము. ఎవరైనా దాతలు సహాయం చేయాలనుకున్నవారు. నా మొబైల్ నెంబర్ : 9440153725కి సంప్రదించాలని కోరారు.







**ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ పై ప్రజల స్పందన :** ఈ కమిటీ సభ్యులు గతంలో వేరొక సంస్థ ద్వారా నాలుగు సంవత్సరాలు పాటు పలు సామాజిక సేవా కార్యక్రమాలు కూడా చేశారు. ఇప్పుడు వారే సొంతగా ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మనలను పొందడం జరుగుతుంది. ఈ విషయాన్ని తెలుసుకున్న సూర్య రిపోర్టర్ ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ యొక్క గొప్పతనం ప్రజలను నేరుగా తెలుసుకోగా ప్రజలు మాట్లాడుతూ.. నేటి యువతకి మార్గదర్శకంగా ఈ ట్రస్ట్ సభ్యులు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ప్రజలందరూ కూడా ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవా కార్యక్రమాలు పేదవాడి ఆకలి తీర్చడంలో వాళ్ళు చేస్తున్న కృషి మరువలేనిదని ప్రశంసలు కురిపించారు. భవిష్యత్తులో కూడా మరెన్నో సేవా కార్యక్రమాలు చేసి పేదవాటికి తోడుగా నీడగా నిలుస్తారని ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులను ప్రజల కోరారు.

## వ్యర్థాలతో కళావిహీనంగా ప్రాజెక్టు పరిసరాలు

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** సోమశిల ప్రాజెక్టు సమీపాన పర్యాటకులు సేదతీరే రిసార్ట్ పరిసరాలు డంపింగ్ వ్యర్థాలతో కళావిహీనంగా ఉన్నాయి. సోమశిల జలాశయానికి 2020, 21లో భీకర వరదలు వచ్చాయి.నేపథ్యంలో ఆఫ్రాన్ ప్రాంతం దెబ్బతిన్నది. ప్రాంతంలో 100 కోట్ల రూపాయలతో పునర్ నిర్మాణ పనులకు అధికారులు గత ప్రభుత్వ హయాంలో శ్రీకారం చుట్టారు. గ్రామంలో అక్కడి కాంక్రీట్ వ్యర్థాలను కొండపై ఉన్న డంపింగ్ యార్డుకు తరలించకుండా పర్యాటక నిర్మాణాలు జరిగి ఉన్న ప్రాంతంలో వాటిని తరలించారు. దీనితో శివాలయ సమీపానగల పర్యాటక పరిసరాలు వ్యర్థాలతో నిండి సందర్శకులకు అసంతృప్తిని కలిగిస్తున్నాయి.పచ్చిక ప్రాంతాల్లో ఈ తరహా వ్యర్థాలు ఆహ్లాదకర వాతావరణ విఘాతం కలిగించేలా ఉన్నాయని జలాశయ సందర్శకులు అభిప్రాయపడుతున్నారు. కాంక్రీట్ వ్యర్థాలను తొలగించి



పర్యాటక శోభను ఏర్పాటు చేయాలని సర్వత్ర కోరుతున్నారు.

## బీజేపీ సేవా పక్షోత్సవాల్లో రక్తదానం శిబిరం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన పుష్కరించుకొని రాష్ట్ర భారతీయ జనతా పార్టీ నాయకత్వం నిర్వహిస్తున్న బీజేపీ సేవా పక్షోత్సవాల్లో కార్యక్రమాన్ని నిర్వహిస్తూ దీనిలో భాగంగా ఆదివారం ఆ పార్టీ కార్యాలయంలో రక్తదానం శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 53 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రెడ్ క్రాస్ సొసైటీ సౌజన్యంతో ఈ శిబిరాన్ని బిజెపి నాయకులు నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకులు రవీంద్రరెడ్డి, సుబ్రహ్మణ్య రెడ్డి, పార్టీ అధ్యక్షులు వేళ్లపాలెం సంపత్ రెడ్డి, మండల యు మోర్చా అధ్యక్షుడు ఈపూరుసాయి కృష్ణారెడ్డి, కార్యకర్తలు వంశీ, సాయి, శివ, శరత్ కుమార్, మహిళా కార్యకర్తలు హాజరయ్యారు. ఈ కార్యక్రమం గురించి మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడారు. పార్టీ సీనియర్ నాయకులు సహకారంతో ఈ కార్యక్రమాన్ని జరిపామన్నారు. భారతదేశం అంతా బిజెపి పరిపాలన చూసి గర్విస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## 31వ వార్డు నందు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



**కావలి, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎన్డీఏ కూటమి వందరోజుల ప్రభుత్వం పాలనలో ప్రజలకు జరిగిన మంచి పనులను వివరించేందుకు కావలి నియోజకవర్గం ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం 31వ వార్డులో వార్డు ఇంచార్జ్ మంచాల ప్రసాద్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి వంద రోజుల్లో ఎన్డీఏ ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజలకి వివరించి, కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జి మంచాల ప్రసాద్ సీనియర్ నాయకులు కాంద్ర గంగి నాయుడు జనసేన నాయకులు వెంకటసుబ్బయ్య టీఎన్ఎస్ఎఫ్ నాయకులు శివ టిడిపి నాయకులు భాస్కర్, చల్లా వెంకటేశ్వర్లు, మస్తానీ, మల్లికార్జున, పులివర్తి రవీంద్ర, గుర్రం సుధాకర్, కొండప నాయుడు, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా అచ్చమాంబ పొంగళ్ళు

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని పొంగూరు మాలి చేలో వెలసిన అచ్చమాంబ ఆలయం వద్ద ఆదివారం భక్తులు ఘనంగా పొంగళ్ళు పొంగించారు. మహిళలు ఉపవాసాలు ఉండి పొంగళ్ళు పొంగించి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. కోర్కెలు తీర్చే కల్పవల్లిగా నెలకొన్న ఈ ఆలయం వద్దకు సుదూర ప్రాంతాల నుంచి భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయం వద్దకు వచ్చినటువంటి భక్తులకు ఆలయ కమిటీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది.

# మెట్ట రైతు ఆశ తీరేదెన్నడు !



- ఊరిస్తున్న వర్షం.. నిరాశలో రైతులు
- తొలకరి జల్లులతోనే సరిపెడుతున్న వైనం
- సిద్ధంగా ఉన్న దున్నిన పొలాలు

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని మెట్ట రైతులను వరుణుడు కూడా కరుణించిన పాపాన పోలేదు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వరదలు వచ్చి అల్లాడుతుంటే మెట్ట ప్రాంతమైన ఉదయగిరి, ఆత్మకూరు నియోజకవర్గం పరిధిలోని పలు మండలాల్లో వర్షపు జాడే లేక రైతులు దిగాలు చెందుతున్నారు. వర్షపాతం నమోదు అవుతుందని ఆశించిన మెట్ట రైతులు పొలాలు దుక్కులు దున్ని సాగును సిద్ధం చేసేందుకు ముందస్తు నిర్ణయం తీసుకున్నప్పటికీ కేవలం తొలకరి జల్లులతోనే సరిపెడుతున్నడటంతో నిరాశ చెంది ఆకాశం వైపు ఎదురుచూస్తున్నారు. ఆకాశం కారుమబ్బులతో నల్లగా కమ్మినప్పటికీ వర్షపాతం మాత్రం అనుకున్నంత స్థాయిలో నమోదు కాకపోతుండడంతో రైతులు చేసేది ఏమీ లేక ఊరిస్తున్న వర్షం కోసం ఎదురుచూస్తూ ఉండిపోతున్నారు. దీంతో వర్షపాతం ఎప్పుడు నమోదు అవుతుందో మెట్ట రైతు ఆశ నెరవేరుతుందో అంతుచిక్కని పరిస్థితి.



జిల్లాలోని ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల పరిధిలోని పలు మండలాల్లో వర్షపాతం నమోదు కాక మెట్ట రైతులు నిరాశతో తన మునకలవుతున్నారు. ఈ ప్రాంతాల్లో ఎటువంటి జల వనరులు లేనప్పటికీ వర్షాధారం మీదే ఆధారపడి పంటలను సాగు చేయాల్సి ఉంది. ఈ తరుణంలో వరుడు ముఖం చాటేస్తుండడంతో రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ప్రస్తుత సీజన్లో ప్రతి ఏడాది చెరువులు నిండి ఉండడం వల్ల వరి, మిరప, బొప్పాయి, పత్తి, పొగాకు, పచ్చనగ తదితర పంటలతో పాటు కూరగాయలు సాగు కళకళలాడుతూ ఉండేది. కానీ ప్రస్తుత ఏడాది అందుకు భిన్నంగా దుక్కులు దున్నిన పొలాలు దర్శనమిస్తున్నాయి. వర్షపాతం లేకపోవడంతో వ్యవసాయ బోర్లు కూడా నీరు తగ్గుముఖం పట్టింది. ప్రస్తుతం డ్రిప్పు పైపుల ద్వారా మిరప పంటను పండించేందుకు రైతులు సిద్ధమై సాగు చేస్తున్నారు. ఇక బొప్పాయి సజ్జ పంటలు నిలువునా ఎండి దర్శనమిస్తున్నాయి. ఆశించిన స్థాయిలో వర్షపాతం నమోదు కాకపోతే ఉండడంతో మెట్ట రైతుల పరిస్థితి రోజురోజుకీ కాకా వికలం అయిపోతుంది. ఓ పక్క అతను దాటిపోతున్నప్పటికీ చేసేదేమీ లేక రైతులు ఆకాశం వైపు ఎదురు చూస్తూ ఉండిపోతున్నారు. కనీసం చెరువుల్లోకి చుక్క నీరు కూడా రాకపోతుండడంతో వరి పండాల్సిన మాగాని భూములు సైతం బీడు భూములుగా మారి దర్శనమిస్తున్నాయి. ఏది ఏమైనాప్పటికీ వరుణుడు కరుణిస్తే గాని మెట్ట రైతులకు ఊరట లభించదని చెప్పవచ్చు.

### సంక్షోభంలోనూ సంక్షేమం..

# అందించిన ఘనత చంద్రబాబుదే

- ఆత్మకూరు అభివృద్ధి 'ఆనం' కే సాధ్యం
- హసనాపురంలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** రాష్ట్రం సంక్షోభంలో ఉన్న ప్రజలకుసంక్షేమం అందిస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని అలాగే ఆత్మకూరు నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికే సాధ్యమవుతుందని నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్ మెట్టుకూరు ధనుంజయ రెడ్డి జిల్లా టిడిపి నాయకులు కాటంరెడ్డి రవీంద్రారెడ్డిలు పేర్కొన్నారు. ఆదివారం ఏఎస్ పేట మండలంలోని హసనాపురం గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఆత్మకూరు ఎమ్మెల్యే, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనలతో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెట్టుకూరు ధనుంజయ రెడ్డి కాటంరెడ్డి రవీంద్రారెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నూతన ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తయిన సందర్భంగా ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ఈనెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు సచివాలయ సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించి వివరించాలని తెలిపారు. ఈ ఏడు రోజుల కార్యక్రమంలో భాగంగా మండలంలోని హసనా పురం గ్రామంలో సమావేశము నిర్వహించడం జరిగింది. తొలుత హసనాపురం గ్రామంలో మండల టిడిపి నాయకులతో కలిసి ఇంటింటా తిరిగి 100 రోజుల్లో ప్రభుత్వము చేపట్టిన సంక్షేమ ఫలాల గురించి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను అందజేసి ఇంటి గోడలకు స్టిక్కర్లను తగిలించారు. అనంతరం వంద రోజులు పూర్తి అయిన సందర్భంగా కేక్ ను కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కార్యకర్తలకు నాయకులకు కేకును పంచిపెట్టారు ఈ వంద రోజుల పాలనలో నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ మెగా డీఎస్సీ తో ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేపట్టడం అలాగే పింఛన్లు ఒకేసారి 1000 రూపాయలు పెంచి నెలకు 4000 రూపాయలు అందజేస్తున్నారని మొదటి నెలలో ఒక్కొక్కరికి 7,000 చొప్పున అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రతినెల ఒకటో తారీఖున ఉద్యోగులకు జీతాలు అందిస్తున్నారని తెలిపారు. అలాగే ధాన్యం కొనుగోలు బకాయిలను చెల్లించి అన్నదాతను ఆదుకున్నారని పేర్కొన్నారు. స్థానిక



సంస్థలకు నిధులు ఇచ్చి పంచాయతీలకు ప్రాణం పోశారని తెలిపారు. అలాగే పేదల కోసం రాష్ట్రవ్యాప్తంగా కేవలం ఐదు రూపాయల తోనే ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లను పున ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దుచేసి ప్రజల ఆస్తులకు భద్రత కల్పించాలని విజయవాడ నగరం వరదలతో విలవిలలాడుతున్నప్పుడు ప్రజలను అన్ని విధాల దగ్గరుండి కాపాడిన వ్యక్తి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని తెలిపారు. అలాగే ఆత్మకూరు నియోజక వర్గ ఎమ్మెల్యే, దేవాదాయ శాఖా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ప్రభుత్వం చేస్తున్న పలు సంక్షేమ పథకాలు గురించి సమగ్ర సోమశిల ప్రాజెక్టు కొరకు చేస్తున్న కృషి, ఉత్తర దక్షిణ కాలువల నిర్మాణం అభివృద్ధి గురించి, మండల పరిధిలో ప్రధాన, గ్రామీణ రోడ్లు, తదితర విషయాలు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ అబ్బూరు రమేష్ నాయుడు రాజవోలు సొసైటీ మాజీ చైర్మన్ కాటంరెడ్డి నరసింహారెడ్డి మండల సీనియర్ టిడిపి నాయకులు నంది వివేకానంద రెడ్డి పులిమి సుధాకర్ రెడ్డి ఏలూరు మాలాద్రి నాయుడు అల్లంపాటి మాధవరెడ్డి దేవరాల హజరతయ్యా షేక్ జిలాని చంటి తహసిల్దార్ శ్రీరామకృష్ణ ఎంపీడీవో సి శ్రీనివాసులు బిజెపి మండల అధ్యక్షులు చెంచులు రెడ్డి జనసేన పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ అక్బర్ మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు కూటమి నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జోరుగా ప్రాజెక్ట్ ఆఫ్రాన్ పనులు



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** సోమశిల జలాశయం వద్ద ఆఫ్రాన్ పనులు జోరుగా సాగుతున్నాయి. ప్రాజెక్టు గేట్ల ముంగిట దెబ్బతిని ఉన్న ప్రాంతంలో మాస్ కాంక్రీట్ పనులు దాదాపు పూర్తికా వచ్చాయి. డైవర్షన్ కెనాల్‌లో దెబ్బతిని ఉన్న వాల్ నిర్మాణ పనులకు ఉన్న అడ్డంకులు తొలగాయి. డైవర్షన్ కెనాల్‌లో పనులు చేపట్టేందుకు లీకేజీ నీటి సమస్య ఉంటూ వచ్చింది. అయితే ప్రాజెక్టు అధికారులు ఇటీవల ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 11, 12 గేట్ల ద్వారా వచ్చే లీకేజీని అరికట్టారు. డైవర్షన్ కెనాల్‌లోని నీటి నిల్వను పంపింగ్ చేసి పెన్నాలోకి మళ్ళించారు. నేపథ్యంలో డైవర్షన్ వాల్ పనులకు ఉన్న అడ్డంకులు తొలగినట్లు అయింది. గత కొన్ని రోజులుగా వాల్ నిర్మాణ పనులను రాత్రి పగలు నిర్వహిస్తూ అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. మరో 20 రోజుల్లో వాల్ నిర్మాణ పనులు పూర్తి అయ్యేలా ప్రత్యేక దృష్టి సాగించారు. ప్రాముఖ్యం గల ఈ పనులను గతంలో సదరు గుత్తేదారు నిర్లక్ష్యం చేస్తూ వచ్చారు. అయితే మంత్రి ఆనం ఆదేశాలతో వాల్ నిర్మాణ పనులకు ప్రాజెక్టు అధికారులు ఉపక్రమించారు.

## నంది గుంటలో 100 రోజుల సంబరం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆదేశాల ప్రకారం ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాలతో మండలం నంది గుంట గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఎన్డీఏ కూటం 100 రోజుల్లో చేసిన పనులు గురించి ఇంటింటికి తిరిగి చెప్పడం జరిగింది. అందులో భాగంగా వెయ్యి రూపాయలు పెంచిన పెన్షన్ గురించి అన్నా క్యాంటీన్లు పునరుద్ధరణ గురించి మెగా డీఎస్సీ గురించి, విజయవాడలో వరద బాధ్యులకు చేసిన సేవలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నంది గుంట బూత్ ఇన్‌చార్జ్, వింజమూరు మండల ఎస్సీ సెల్ కన్వీనర్ గంగ పట్ల వెంగయ్య, నెల్లూరు జిల్లా కార్యవర్గ సభ్యులు చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, క్లస్టర్ ఇన్‌చార్జ్ కొండపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా క్రిస్టియన్ మైనార్టీ కార్యవర్గ సభ్యులు బోధన లక్ష్మణ్, గ్రామ టిడిపి నాయకులు, కర్మల రవి కుమార్ నందిగుంట స్కూల్ కమిటీ చైర్మన్ బోధల లక్ష్మణ్, సచివాలయ సిబ్బంది పంచాయతీ సెక్రెటరీ అశోక్, సచివాల అసిస్టెంట్ ఇంజనీర్ భరత్, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రేమ దాసు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కత్తి దాడిలో ఇద్దరు వ్యక్తులకి గాయాలు



**రాపూరు, మేజర్‌న్యూస్ :** కత్తి దాడిలో ఇద్దరు వ్యక్తులకి గాయాలయిన సంఘటన ఆదివారం జోరేపల్లి అక్క మాంబాపురంలో చోటుచేసుకొనింది. బాధితుల సమాచారం మేరకు అక్క మాంబపురం గ్రామానికి చెందిన తంబి సెట్టి పెంచల నరసయ్య, అళ్ళకుంట అనంతలకు చెందిన పొలంలోకి అదే గ్రామానికి చెందిన వంగపాటి రాగయ్య, వంగపాటి రత్నయ్య, రత్నయ్య కుమారుడు ప్రవేశించి అది మా పొలం అంటూ పొలానికి వేసిన కంచెను లాగే ప్రయత్నం చేయగా అడ్డుకోబోయిన అలకుంట అనంతమ్మని, పెంచల నరసయ్యని వంగపాటి రాగయ్య కత్తితో దాడి చేసి గాయపరిచినట్లు తెలిపారు. పోలీసులు గాయపడిన వారికి రాపూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స చేసి పంపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాపూరు ఎస్ఐ వెంకట రాజేష్ తెలిపారు.

# 'మన ఇల్లు- మన గౌరవం' అవగాహన సదస్సు



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మన ఇల్లు, మన గౌరవం కార్యక్రమం ద్వారా ఈ నెల 28వ తేదీన ప్రధానమంత్రి ఆవాస్ యోజన (గ్రామీణ), ఇతర హౌసింగ్ పథకాలలో ఇళ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తామని ఆత్మకూరు ఎండివో పి.ఐజాక్ ప్రవీణ్ తెలిపారు. ఈ మేరకు నెల్లూరు జిల్లా కలెక్టర్ ఆదేశించి ఉన్నారన్నారు. సదరు ఆదేశాలకు అనుగుణంగా సచివాలయాలకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి ప్రత్యేక అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ, ఏఈ హౌసింగ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈనెల 28వ తేదీన హౌసింగ్ లబ్ధిదారులకు అవగాహన సదస్సులు నిర్వహించి వారు త్వరితగతిన ఇండ్లు పూర్తి చేసుకునే విధంగా ప్రోత్సహించాలని కోరారు. ప్రభుత్వం అందజేస్తున్న 1,80,000/- స్టేజీలవారీగా చెల్లించడం జరుగుతుందని, ఇందులో భాగంగా వారికి ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా బేస్మెంట్ పూర్తి చేసుకున్న వారికి 50 రోజుల పని దినాలు, రూమ్ లెవెల్ వరకు చేసుకున్న వారికి 40రోజుల పని దినాలు వేతన రూపంలో చెల్లించడం జరుగుతుందని లబ్ధిదారులకు తెలియజేయాలని కోరారు. అదేవిధంగా పొదుపు గ్రూపులో ఉండి అర్హత ఉన్న వారికి ఎస్‌హెచ్‌జీ రుణాలు ఇంటి నిర్మాణం కొరకు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేయాలన్నారు. సంఘ బంధం వివోఏల సమక్షంలో ఈ విషయంలో లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు నిరంతర పర్యవేక్షణ ద్వారా సకాలంలో బిల్లులు పెడుతూ లబ్ధిదారులకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ విషయాలన్నిటి పైన సచివాలయ ప్రత్యేక అధికారులు లబ్ధిదారులకు వివరించి లబ్ధిదారులు ఇల్లు త్వరగా పూర్తి చేసుకునే విధంగా ప్రోత్సహించి అవగాహన కల్పించాలని ఎంపిడిఓ, ఏఈ హౌసింగ్ శరత్ చంద్ర సమావేశంలో సూచించారు.

# ఏక్త యాంటీ కరప్షన్ సంస్థ జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవం



- అవినీతి నిరోధానికి కృషి చేస్తా
- జిల్లా అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా

**నెల్లూరు బార్కస్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని పొదలకూరు రోడ్ పద్మావతి సెంటర్ వద్ద ఆదివారం నెల్లూరు జిల్లా అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా ఏక్త యాంటీ కరప్షన్ సంస్థ జిల్లా నూతన కార్యాలయాన్ని ఏక్త యాంటీ కరప్షన్ సంస్థ ఆల్ ఇండియా చీఫ్ జనరల్ సెక్రటరీ కె.అబ్దుల్ రెహమాన్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కె.అబ్దుల్ రహమాన్ మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడ చూసినా అవినీతి రాజ్యమేలుతుందన్నారు. అవినీతిని నిరోధించడం కొరకు బాధితులకు అండగా నిలబడేందుకు నేడు దేశం మొత్తం మీద అనేక మంది పౌరులు ఏక్తా యాంటీ కరప్షన్‌తో కలిసి పనిచేసేందుకు ముందుకొస్తున్నారని తెలిపారు.పలు రాష్ట్రాలలో, ప్రాంతాలలో తమ కార్యాలయాలు వెలుస్తున్నందుకుగాను హర్షం వ్యక్తం చేశారు. అవినీతి రహిత భారతదేశమే లక్ష్యంగా సమస్త పనిచేస్తుందన్నారు. జిల్లా అధ్యక్షులు మహబూబ్ బాషా మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలలో ఏ పని కావాలన్నా లంచం ఇవ్వనిదే ఏ పని చేయించుకోలేని పరిస్థితి అన్నారు. అలాంటి వారికి అండగా నిలబడుతూ అవినీతిని నిరోధించడమే లక్ష్యంగా ఏక్త యాంటీ కరప్షన్ సంస్థ పనిచేస్తుందన్నారు. బాధితులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని తెలిపారు. పై కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ షఫీవుల్ రెహమాన్, తమిళనాడు రాష్ట్ర అధ్యక్షులు పి.సుదర్శనం, నెల్లూరు జిల్లా లేబర్ ప్రెసిడెంట్ షేక్ ఖాదర్ వలీ, తమిళనాడు యూత్ ప్రెసిడెంట్ కె. కరీముల్లా, మన హాస్పిటల్ డాక్టర్ మారం సుధాకర్, ఏక్త యాంటీ కరప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జేఆర్ పేటలో ఇది మంచి ప్రభుత్వం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఎమ్మెల్యే, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సూచనలతో ఆత్మకూరు మున్సిపాలిటీ జేఆర్ పేట 4వ వార్డు అధ్యక్షులు దాసరి మధు సూదన రావు ఆధ్వర్యంలో జేఆర్ పేట రామారావు వీధి, కోడూరు నారాయణ రెడ్డి వీధి నందు 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు వంద రోజులలో ఎన్నికలలో ఇచ్చిన హామీలు ల్యాండ్ టైటిలింగ్ రద్దు, సామజిక పెన్షన్ 1000 పెంపు, అన్న కాంటీన్‌లు ఏర్పాటు మెగా డీఎస్సీ మెదలైన కార్యక్రమాలను అమలు చేయడం గురించి ఇంటింటికి కరపత్రాలు ఇచ్చి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు పట్టణ క్లస్టర్ ఇన్‌చార్జ్ తోడేటి వెంకటయ్య, దాసరి బాలకృష్ణ 128, 130 బీఎల్ఏలు కాపా వెంకట సుబ్బయ్య మునగల వెంకట రమణ, దేవరాయపల్లి ధనుంజయ, సీనియర్ నాయకులు పెరమన చంద్రశేఖర్ రెడ్డి మల్లిపెద్ది శ్రీనివాసులు, రమణయ్య, గంగపట్ల కృష్ణయ్య, చౌదరి, సచివాలయం ఉద్యోగి రావూరి మంజుల పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా



**కావలి, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు ఆదివారం వారి గృహం నందు కాపు మహిళా నేత వెంగళ శెట్టి కళ్యాణి, వారి మిత్రబృందం మాలేపాటి సుబ్బా నాయుడును వారి గృహమునందు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం వారితో కొద్దిసేపు ముచ్చటించి యోగ క్షేమ సమాచారాలు తెలుసుకున్నారు. అనంతరం మాలేపాటి మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని తెలిపారు.

## రేపటి నుంచి పొలం పిలుస్తోంది కార్యక్రమం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి సబ్ డివిజన్ పరిధిలోని అన్ని మండలాల్లో మంగళవారం నుంచి పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఇన్చార్జి వ్యవసాయ సహాయ సంచాలకులు పీ.చెన్నారెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. వారంలో ప్రతి మంగళ, బుధవారాల్లో ఉదయం ఒక గ్రామం, సాయంత్రం మరొక గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు పాల్గొని పొలాలను సందర్శించి రైతులకు వ్యవసాయంలో సాంకేతిక సలహాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, రైతులు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

## నా బిడ్డకు రక్షణ కల్పించండి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని వెంకటేశ్వర పురంకు చెందిన సయ్యద్ మీరా మొహిద్దీన్ తన అల్లుడి నుండి నా బిడ్డను రక్షించాలని కోరారు. ఆదివారం నెల్లూరు జిల్లా జర్నలిస్టు భవన్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2016 వ సంవత్సరంలో తన కుమార్తెకు వావిలేటి పాడుకు చెందిన షకీల్ అనే వ్యక్తితో వివాహం జరిగింది. తన కుమార్తెకు పెళ్ళికానుక ఇల్లు ఇవ్వడం జరిగింది. తన కుమార్తెకు ముగ్గురు పిల్లలు జన్మించి ఉన్నారు. 2022 సంవత్సరంలో వృత్తి రిత్యా నా అల్లుడు హైదరాబాద్ కి వెళ్లి నా కుమార్తె ఉండగా రెండో వివాహం చేసుకున్నాడు. రొట్టెల పండుగకు రెండవ భార్యను నేరుగా నా కుమార్తె ఇంటికి తీసుకురావడం జరిగింది. అంతేకాక నా బిడ్డకు రెండో భార్యని నా అల్లుడు పరిచయం చేయడం జరిగింది. దీంతో దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్కు ఫిర్యాదు చేసాము. ఈనెల 16వ తేదీన నా షాపు దగ్గరకు వచ్చి నా కూతురికి ఇచ్చిన ఆస్తిని అమ్మి సొమ్ము చేసుకోవాలని చూశాడు. దీనికి తాను అంగీకరించకపోవడంతో నా షాప్ పై, నా కూతురు, భార్యపై అతి క్రూరంగా దాడి చేసి వెళ్లడం జరిగింది. దీంతో స్థానికంగా ఉన్న రెండో నగర పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. అయితే పోలీసు అధికారుల నే భయం లేకుండా తన కూతుర్ని వేధిస్తున్నాడని వాపోయారు. ఇప్పటికైనా పోలీస్ అధికారులు స్పందించి తన కూతుర్ని నా అల్లుడు భారీ నుండీ కాపాడాలని కోరారు. సమావేశంలో ఫిరదోస్ తదితరులు పాల్గొన్నారు.

## సజ్జ దిగుబడులను కొనుగోలు చేయాలని రైతుల ఆందోళన



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** రైతులు పండించిన సజ్జ దిగుబడులను ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు చేయాలని ఆదివారం మండలంలోని కృష్ణారెడ్డిపల్లి గ్రామంలో రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా రైతు సంఘం నాయకులు కాకు వెంకటయ్య మాట్లాడుతూ.. ఆరుగాలం కష్టించి సజ్జ పంట సాగు చేసిన రైతులకు ఈ ఏడాది దిగుబడి తగ్గడంతోపాటు బహిరంగ మార్కెట్లో లో ఆశించిన మేర ధర పలకడంలేదన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి రైతుసేవా కేంద్రాల ద్వారా మద్దతు ధరతో సజ్జ దిగుబడులను కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేదంటే దశల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## మర్రిపాడులో ఏచూరికి నివాళులు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన మర్రిపాడు సిపిఎం కార్యాలయంలో ఆదివారం ఐద్వా మహిళా ప్రధాన కార్యదర్శి శ్యామలం ఆధ్వర్యంలో ఏచూరి సీతారాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసినటువంటి సేవలను కొనియాడారు. సిపిఎంలో ఏచూరి కొనసా గడంతో పాటు పలు సేవా కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని గుర్తుచేశారు. కార్యక్రమంలో పలు గ్రామాల మహిళలు పాల్గొన్నారు.

## సోమవరప్పాడు గ్రామంలో ఇది మన ప్రభుత్వం

# ఇంటింటికీ వందరోజు పాలన కరపత్రాలు పంపిణీ

**జలదంకి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు జలదంకి మండలం టీడీపీ అధ్యక్షులు పులుగుంట మధుమోహన్ రెడ్డి సూచనల మేరకు జలదంకి మండలం, సోమవరప్పాడు గ్రామ పంచాయతిలో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు పాలన వంద రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా 'ఇది మంచి ప్రభుత్వం ' అనే కార్యక్రమం ఎన్డీఏ కూటమి నాయకులు నిర్వహించారు. సచివాలయం సిబ్బంది తో కలిసి ఎన్‌డిఏ కూటమి నాయకులు ఆదివారం రోజు ప్రభుత్వ పథకాలను గడప గడపకు వెళ్లి గ్రామస్తులకు వివరించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఈ వంద రోజుల్లో చేసిన అభివృద్ధి పనులు అవ్వ, తాతలు, వితంతువులకు అధికారం వచ్చిన వెంటనే చెప్పిన ప్రకారం పెన్షన్ ను 4000 రూపాయలు, వికలాంగులకు 6000 పెన్షన్ ను పెంచారని ఈ సందర్భంగా నాయకులు అన్నారు. అలాగే దీపావళి నుండి లబ్ధిదారులకు ఉచితంగా మూడు సిలిండర్లను అందజేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టుబోతున్నారని వారన్నారు. విజయవాడ వరద బాధితులను ఆదుకోవడంలో సీఎం చంద్రబాబు నాయుడు అహర్నిశలు శ్రమించారని వారు కొనియాడారు. గ్రామస్తులకు తెలియజేస్తూ కరపత్రాలను టీడీపీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్



తెలుగుదేశం నాయకులు మావిళ్ళ మదన్ మోహన్ రావు, సోమవరప్పాడు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ పసల అశోక్, మావిళ్ళ మనోజ్, పల్లపాటి కొండయ్య, మక్కా నాగయ్య, సచివాలయం సిబ్బంది, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రానున్న రోజుల్లో జనసేన పార్టీ

# క్రియాశీలక పాత్ర పోషించునుంది : భోగినేని కాశి రావు

**సీతారాంపురం, మేజర్‌న్యూస్ :** రానున్న రోజుల్లో ఉదయగిరి నియోజకవర్గంలో జనసేన పార్టీ క్రియాశీలక పాత్ర పోషించడం తథ్యమని నా వంతు రాష్ట్ర జనసేన పార్టీ క్రియాశీలక మెంబర్ భోగినేని కాశీరావ్ తెలిపారు. విజయ వాడ వరద బాధితుల సహాయార్థం జాతీయ జనసేన పార్టీ అధికార ప్రతినిధి వేములపాటి అజయ్ కుమార్ తో కలిసి భోగినేని కాశీరావు ఉప ముఖ్యమంత్రి, పార్టీ జనసేన పార్టీ వ్యవస్థాపకులు పవన్ కళ్యాణ్‌కు రెండు లక్షల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భం గా భోగినేని కాశీ రావు మాట్లాడుతూ.. ఉదయ గిరి నియోజకవర్గం అభివృద్ధి కోసం జనసేన పార్టీ తీసుకోవాల్సిన చర్యల గురించి అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌తో వివరించానని తెలిపారు. ఉదయగిరి ప్రాంతానికి సాగునీరు, త్రాగునీరు, ఉదయగిరి టూరిజం అభివృద్ధి, సోమశిల మిగులు జలాలు ఉదయగిరికి వచ్చే అవకా శాలు, మూడు జిల్లాల సరిహద్దు ప్రాంతమైన సీతారామపురంలో పారిశ్రామిక అభివృద్ధి, ఇలాంటి విషయాలను వివరించానని తెలిపారు. కూటమి శాసనసభ్యులు కాకర్ల సురేష్‌తో కలిసి



ప్రభుత్వ కార్యకలాపాలలో జనసేన పార్టీ చురు గ్గా పాల్గొంటుందని తెలిపారు. ముఖ్యంగా సీతా రామపురం మండలంలో సర్వేలకే పరిమితమైన, సీతారాం సాగర్ ప్రాజెక్టు, వస్తే 1.5 టిఎంసి లతో అటు సీతారాంపురం, ఉదయగిరి మండ లాలకు సాగునీరు, త్రాగునీరు, అందుతాయని ఈ విషయాన్ని పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకుని పోయానని తెలిపారు. ఈ ప్రాజెక్టుకు ప్రకాశం జిల్లా గుండ్ల బ్రహ్మేశ్వర నుంచి, లింక్ కెనాల్ ద్వారా అలీ నగరం నుండి టన్నెల్ ద్వారా సీతారామపురంలో స్టోరేజ్ ట్యాంకు నిర్మాణం జరిగితే సీతారాంపురం మండలం త్రాగునీరు సాగునీరు పూర్తిస్థాయిలో అరికట్టవచ్చని, తెలిపారు. ఈ ప్రాంతంలో ప్రభుత్వ భూములు సైతం అధికంగా ఉండడంతో, ఆటో రోడ్లు, ఇటు జలాలు, ఈ ప్రాంతానికి వస్తే పారిశ్రామికంగా ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని, ఈ ప్రాంతంలో వలసలను పూర్తిస్థాయిలో అరికట్టవచ్చు అన్న విషయాన్ని ఆయన దృష్టికి తీసుకొని పోయానని తెలిపారు. త్వరలోనే వీటిపై అధికారుల చేత నివేదిక తెప్పించుకుంటారని, ఉదయగిరి నియోజకవర్గం అభివృద్ధిలో జనసేన పార్టీ కీలకంగా ఉండబోతుందని పవన్‌కళ్యాణ్ హామీ ఇచ్చారని తెలిపారు. నియోజకవర్గంలోని జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ఐక మత్యంతో జనసేన పార్టీని ప్రతి మండలంలో బలోపేతం చేయాలని తెలిపారు. జన సైనికులు, వీర మహిళలు, జనసేన ఆశయాలను పవన్ కళ్యాణ్ ఆలోచనను ప్రతి ఒక్కరికి వివరించాలని తెలిపారు.

# ఎస్ఐలను ఘనంగా సన్మానించిన 'గార్లపాటి'





**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆత్మకూరులో ఇటీవల నూతనంగా ఎస్ఐలుగా బాధ్యతలు స్వీకరించిన ఎస్.సాయిప్రసాద్, కాసా శ్రీనివాసులురెడ్డిలను ఆదివారం ఆత్మకూరు మాజీ ఉప మండలాధ్యక్షుడు, కరటంపాడు మాజీ సర్పంచ్, తెలుగుదేశం నాయకుడు, గార్లపాటి ఫౌండేషన్ డైరెక్టర్ గార్లపాటి వేణుగోపాల్‌నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి వారిని అభినందించారు. ఎస్ఐలను వేణుగోపాల్‌నాయుడు శాలువాలు, పుష్పగుచ్ఛాలతో ఘనంగా సన్మానించారు. ఆత్మకూరులో ఎస్ఐలుగా బాధ్యతలు స్వీకరించడం హర్షదాయకమని ఆయన పేర్కొన్నారు. విధుల నిర్వహణలో తమవంతుగా సంపూర్ణ సహకారమందిస్తామని వేణుగోపాల్ నాయుడు ఎస్ఐలు సాయిప్రసాద్, శ్రీనివాసులురెడ్డిలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి దావా పెంచలరావు, రిటైర్డ్ విఆర్వో ఎం.శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమాలతోనే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం : యూటీఎఫ్



**కావలి, మేజర్‌న్యూస్ :** ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఉద్యమాల ద్వారానే సాధ్య పడుతుందని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కార్యదర్శులు కిలారి వెంకటేశ్వర్లు జీవి చలపతి శర్మల తెలిపారు. ఆదివారం పట్టణంలోని శ్రీసాయి డిగ్రీ కళాశాల ఆవరణలో యుటిఎఫ్ కావలి రోడ్ల మండల శాఖ ఆధ్వర్యంలో మహాసభ నిర్వహించారు. ఈ సభకు మండల అధ్యక్షులు ముజీ బహుమతి అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రధాన కార్యదర్శి జి.వేణుగోపాల్ ఆర్థిక కార్యదర్శి పి చెన్న కృష్ణయ్య ముఖ్య అతిథులుగా యూటీఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు కిలారి వెంకటేశ్వర్లు ప్రధాన కార్యదర్శి చలపతి శర్మలు సభలో పాల్గొని మాట్లాడుతూ.. ఉద్యమాలతోనే ఉపాధ్యాయ సమస్య పరిష్కారం అవుతాయని వారు తెలిపారు. ఉద్యమాలలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. గత 50 సంవత్సరాలుగా ఉపాధ్యాయ హక్కులు సంక్షేమానికి యుటిఎఫ్ చేసిన పోరాటాలే ఫలితం అని వివరించారు. ఉద్యమానికి మెరుగైన వస్తువుల కల్పన కోసం అమర జీవులు చెన్నుపాటి అప్పారి. వెంకటస్వామి రామిరెడ్డి చేసిన సేవలను వారు ఒకసారి గుర్తు చేసుకున్నారు. ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నూతన కమిటీ ఎన్నిక: గౌరవ అధ్యక్షులుగా ఎస్ సత్యనారాయణ అధ్యక్షులుగా ముజీబ్ అహ్మద్ ప్రధాన కార్యదర్శిగా జి.వేణుగోపాల్ కోశాధికారిగా పి.చేన్నకృష్ణయ్య తదితరులు ఈ సందర్భంగా ఎన్నికయ్యారు. అనంతరం ఉపాధ్యాయ పాల్గొని వాళ్ళు మాట్లాడారు. ఇటీవల పదవి విరనం పొంది పొందుతున్న వారికి సన్మానాన్ని మెమొంటోలను అందజేశారు.

## హై స్కూల్లో మొక్కల నాటే కార్యక్రమం

**జలదంకి, మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ ఆదేశించిన విధంగా సేవ పక్షోత్సవాలభంగా భాగంగా బ్రాహ్మణ కాక హై స్కూల్ నందు శుభ్రత కార్యక్రమాన్ని పాటించి మొక్కల నాటడం



జరిగింది. ఈ కార్యక్రమం భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాకేష్ వంటేరు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా డ్రైనేజీ సెల్ కన్వీనర్ చల్లా హనుమ రెడ్డి జలదంకి మండల యువమోర్చా అధ్యక్షుడు పెద్దిరెడ్డి సాయి కూటమి నాయకులు అక్కల మహేష్ రెడ్డి, ముత్యాల మధుసూదన్ రెడ్డి, పున్నం రోసి రెడ్డి, డాక్టర్ మద్దూరి సాయి తదితరులు పాల్గొన్నారు.

# కోటంరెడ్డి సోదరులతో రూరల్ మండల అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి భేటీ

**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిని నెల్లూరు రూరల్ మండల పరిషత్ అధ్యక్షుడు బూడిద విజయకుమార్ యాదవ్ ఆదివారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి సోదరు లను ఆయన శాలువాతో ఘనంగా సత్కరించారు. తెలుగుదేశం పార్టీలో చేరేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కోడూరు కమలాకర్ రెడ్డి, ఇందుపూరు శ్రీనివాసరెడ్డి, ఇందుపురు శ్రీనివాసులు రెడ్డి, కాకుపల్లి టీడీపీ నేత కోసూరు కేశవులు, కే.నాగేశ్వరరావు పాల్గొన్నారు.



ప్రజలకు అందుబాటులో వుండి..

# ప్రజా సమస్యలు పరిష్కరించండి

- అవినీతి రహిత, వివాద రహిత కోవూరే నా అజెండా
- రేబాల ప్రాంతంలో కాలువలలో పూడిక తీతకై 2 ప్రొక్లెయిన్లు ఏర్పాటు చేస్తా
- ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి





**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** ఇది ప్రజా ప్రభుత్వమని, గత ప్రభుత్వంలో నాయకుల్లా అక్రమ గ్రావెల్ తవ్వకాలు అక్రమ ఇసుక అమ్మకాలకు టిడిపి నాయకులు దూరంగా వుండాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోరారు. 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా బుచ్చిరెడ్డి పాళెం మండలం రేబాల గ్రామంలో ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలిసి ఇల్లిల్లూ తిరిగి 100 రోజుల పాలనలో చంద్రబాబు నాయుడు పాలనలో అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. అనంతరం తెలుగుదేశం నాయకులు ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ.. తన ఎన్నికల నినాదమైన అవినీతి రహిత కోవూరు వివాద రహిత కోవూరుకు కట్టుబడి ఉన్నట్టు తెలిపారు. అవినీతి అక్రమాలను సహించనన్నారు. క్షేత్ర స్థాయిలో ప్రజలతో మమేకమై ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. ఇంటింటికెళ్లి 100 రోజుల్లో మన ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు వివరించాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలను విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. రాష్టాభివృద్ధి కోసం అలసట లేకుండా శ్రమిస్తున్న చంద్రబాబు నాయుడును ఆదర్శంగా తీసుకొని ప్రతి నాయకుడు కార్యకర్త పని చేయాలన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోనికి వచ్చాక అమలు చేసిన పెన్షన్ పెంపుదల, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటీన్ల ఏర్పాటు తదితర కార్యక్రమాలతో చంద్రబాబు నాయుడుపై ప్రజలలో విశ్వాసం పెరిగిందన్నారు. ఎన్నికల హామీ అమలులో భాగంగా రానున్న దీపావళికి అక్క చెల్లెమ్మలకు ఉచిత సిలిండర్లు యివ్వనున్నారన్నారు. స్థానికుల అభ్యర్థన మేరకు విపిఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో మరో రెండు వారాలలో రేబాల ప్రాంతంలో కాలువలలో పూడికలు తీసేందుకు రెండు ప్రొక్లెయిన్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కోవూరు నియోజకవర్గ ప్రజానీకం కోసం నిర్వహిస్తున్న ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు యర్రంరెడ్డి గోవర్ధన్ రెడ్డి, ఏటూరి శివరామ కృష్ణా రెడ్డి, రేబాల సర్పంచ్ భాగ్యలక్ష్మి, ఎంవి శేషయ్య, బత్తుల హరికృష్ణ, సూరా శ్రీనివాసులు రెడ్డి, పుట్టా సుబ్రహ్మణ్యం నాయుడు, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, కోడూరు కమలాకర్ రెడ్డి, సయ్యద్ రియాజ్, బుచ్చి తహసీల్దార్ అంబటి వెంకటేశ్వర్లు, ఎంపిడిఒ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

తన కార్యకర్తల జోలికొస్తే..

# మూడింతలుగా రిటర్న్ గిఫ్ట్ ఇస్తా

- వైసీపీ మాజీ మంత్రి అనిల్ వార్నింగ్



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** తన కార్యకర్తల జోలికొస్తే మూడింతలుగా రిటర్న్ గిఫ్ట్ ఇస్తానని మాజీ మంత్రి,, నెల్లూరు కార్పొరేషన్ పరిశీలకుడు పోలు పోయిన అనిల్ కుమార్ యాదవ్ టిడిపి నాయకులకు స్వీట్ వార్నింగ్ ఇచ్చారు. స్థానిక కళ్యాణ మండపంలో జరిగిన నెల్లూరు సిటీ వైసీపీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రెండేళ్లకు పైగా మంత్రిగా పనిచేశానాని నారాయణ విద్యాసంస్థల జోలికి వెళ్లలేదని చెప్పారు. ఎవరిపై కక్ష సాధింపు చర్యలు చేపట్టలేదని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన టిడిపి ఈ మూడు నెలల్లోనే అనేకమంది వైసీపీ నేతలు కార్యకర్తలను బెదిరించారని చెప్పారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు తాము అనుకుని ఉంటే నారాయణ విద్యాసంస్థలు ఉండేవాని గుర్తు చేసుకోవాలన్నారు. దసరా నుంచి నెల్లూరులోనే అందుబాటులో ఉంటానాని కార్యకర్తలకు తెలిపారు. కార్యకర్తలను రక్షించుకునే బాధ్యత తనపై ఉందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడిన వారందరూ వారి వారి స్వార్థ ప్రయోజనాల కోసమే పార్టీని వీడి వెళ్లిపోయారని తెలిపారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో ఏనాడు రాజకీయ కక్షలకు పోలేదని పేర్కొన్నారు. ఈరోజు అధికార పార్టీ నేతలు తమ కార్యకర్తలని ఇబ్బంది పెట్టడం ఎంతవరకు సమంజసం అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నుంచి ఎవ్వరు వెళ్లిన పార్టీకి ఎలాంటి నష్టం లేదని పార్టీలో కొత్తవారికి అవకాశం కల్పిస్తామని చెప్పారు. నగర నియోజకవర్గం ఇన్‌చార్జ్‌గా జగన్మోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డిని నియమించారని వారి ఆదేశాల మేరకు ప్రతి వైసీపీ కార్యకర్త పనిచేయాలని తెలిపారు. ఇకనుంచి తాను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. నెల్లూరు నగర నియోజకవర్గ ఇంచార్జ్‌గా బాధ్యతలు తీసుకోవడం సంతోషంగా ఉందన్నారు. వైసీపీని వీడిన వారితో పార్టీకి ఎలాంటి నష్టం లేదన్నారు. పార్టీలో ద్వితీయ శ్రేణి నాయకులకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి మూడు నెలలు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలను గాలికొదిలేసిం దన్నారు. అధికార పార్టీకి ఏడాది టైం ఇస్తున్నానని ఈ ఏడాది లోగా ప్రజలకు ఇచ్చిన హామీలను వారు అమలు చేయకపోతే ప్రజా సమస్యలపై పోరాటం చేస్తామన్నారు. నెల్లూరు నగర నియోజకవర్గంలో ఏ కార్యకర్తకు కష్టం వచ్చిన అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ఖలీల్, వేలూరు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య



రిపోర్టర్స్ కావలెను

తెలుగు పత్రికా రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దిన పత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకుల కావలెను.

కావలసిన సెంటర్లు

నెల్లూరు జిల్లాలోని అల్లూరు, దగదర్తి, దుత్తలూరు, కొండాపురం, బుచ్చి, మనుబోలు, కొడవలూరు, కోవూరు, ఇందుకూరుపేటలలో విలేకర్లు కావలెను.

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

సూర్య కార్యాలయం, మిలిటరీ కాలనీ, రోడ్ నెం.1, LIC & CID ఆఫీసు ఎదురుగా, కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు. సెల్: 9000 118811

## ప్రజా సమస్యల పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోండి : కమిషనర్

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మీ కోసం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలకు పరిష్కారం పొందాలని కమిషనర్ సూర్యతేజ ఆకాంక్షించారు. తేది.23-09-2024 సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ మీటింగ్ హాల్‌లో ఉదయం 10.00 గంటలకు జరిగే కార్యక్రమంలో ప్రజలు వారి సమస్యల పరిష్కారం కోసం కార్యాలయంలో కమీషనర్ ను కలిసి తమ సమస్యలపై ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. అందుకున్న సమస్యలను వీలున్నంత త్వరగా పరిష్కారం అందించేందుకు అన్ని విభాగాలను సమన్వయం చేసుకొని కృషి చేస్తామని కమీషనర్ తెలిపారు.

## కునారిల్లుతున్న చెత్త సంపద కేంద్రాలు



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అనంతసాగరం మండలంలోని చెత్త సంపద కేంద్రాలు పిచ్చి మొక్కల నడుమ, వ్యర్థాలతో నిండి కునారిల్లు తున్నాయి. మండలంలోని 25 పంచాయతీల్లో 17 సంపద కేంద్రాలు ఉన్నాయి. అందులో కేవలం రెండు మాత్రమే ఉపయోగానికి అను కూలంగా ఉన్నాయి. మిగిలిన కేంద్రాలు కొన్ని అసంపూర్తిగా నిర్మాణ దశలో ఉంటూ అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారాయి. అనంత సాగరం సమీపాన అటవీ ప్రాంతంలో ఉన్న సంపద కేంద్ర పరిసరాలు దుర్భరంగా ఉంది. చుట్టూ ఏపుగా పెరిగివున్న ముళ్ళ చెట్లను నడుమ దాని ఆనవాలే కానరావడం లేదు. రాత్రి వేళల్లో మందు బాబులకు కేంద్రంగా మారాయి. పొడి తడి చెత్త వ్యర్థాలతో ఎరువును తయారు చేసేందుకు లక్షల రూపాయలతో నిర్మించిన కేంద్రాలు దిక్కు మొక్కు లేకుండా మమ్మల్ని పట్టించుకోరా అన్నట్లు దీనంగా దర్శనమిస్తున్నాయి. ఇక పంచాయతీల్లో చెత్త సేకరణ చేసే వాహనాలు ఎందుకు కొరకాకుండా తుప్పు పట్టి ఉన్నాయి. నూతనంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం అక్టోబర్ 2 కల్లా కేంద్రాలను అందుబాటులోకి తేవాలని ఆదేశాలు ఇచ్చి ఉంది. ఈ నేపథ్యంలో సంపద కేంద్రాల రూపురేఖలు, నిర్వహణ, పర్యవేక్షణ కు అనుకూల పరిస్థితులు ఏర్పడనున్నాయి. వ్యర్థాలతో ఎరువులు తయారుచేసి వాటి వినియోగం ద్వారా సంపదను సృష్టించాలన్న లక్ష్యానికి మహర్దశ వస్తుందని సర్వత్రా భావిస్తున్నారు.